PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :156 | పేజీలు : 8 | వెల రూ.5 | సోమవారం. 22.06.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS

# తెలంగాణ నుండి రాజ్యసభకు..

## క్లారిటీ ఇచ్చిన మీనాక్షి నటరాజన్



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు మధ్యప్రదేశ్‌లో తాను దాఖలు చేసిన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురి కావడంతో తెలంగాణ నుంచి రాజ్యసభలో అడుగు పెట్టబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ స్పందించారు. తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణలో ఎవరు నాకోసం రాజ్యసభకు రిజైన్ చేయడం లేదని, ఒక వేళ రాజీనామా చేసినా తాను ఆ స్థానాన్ని తీసుకోనని చెప్పారు. ఈ విషయంలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అని స్పష్టం చేశారు. నా రాజకీయం మధ్యప్రదేశ్?లో ఉంటుందని చెప్పారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆమె నేను ఒక్కరితో రాజీనామా చేయించి రాజ్యసభ సీట్ తీసుకునే అవసరం నాకు లేదన్నారు.

**ఎవరు లీక్ చేయలేదు:**

నామినేషన్ తిరస్కరణపై నేను ఇప్పటివరకు తక్కువగా మాట్లాడానని ఈ ఇష్యూ కోర్టులో ఉందని మాట్లాడలేదని చెప్పారు. మధ్యప్రదేశ్ లో 3 రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉంటే ఒక్క స్థానానికి 58 సభ్యులు కావాలి. కాంగ్రెస్?కు బలం ఉందని నాకు టికెట్ ఇచ్చారు. కానీ బీజేపీకి మూడో స్థానానికి అవకాశం లేకపోయిన ఫౌల్ గేమ్ ప్లాన్ చేసే బీజేపీ మూడో నామినేషన్ వేశారని ఆరోపించారు. డబ్బులతో, బెదిరింపులతో మూడు స్థానం రాదని బీజేపీ గ్రహించిందని అందుకే నా విషయంలో రిటర్నింగ్ ఆఫీసర్, ఎలక్షన్ కమిషన్ కంప్రమైస్ అయ్యిందని ఆరోపించారు. తప్పుడు కేసులు కూడా కోర్టులో ఫైల్ చేస్తారు. నాపై క్రిమినల్ కేసులు లేవు. కేవలం నోటీసు ఇచ్చారు. తనపై కేసు నమోదైనట్లు తమకు లీక్ ఇచ్చారంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణవలను మీనాక్షి ఖండించారు. ఎవరు ఎందుకు లీక్ చేస్తారు? అక్కడ కాంగ్రెస్?కు ఉంది ఒక్క సీట్. నేనే ఆర్వోకి చెప్పాను. ఆర్వోలు బీజేపీకి కంప్రమైస్ అయ్యి ఇలా చేశారని ఆరోపించారు. ప్రీ కాగినిస్‌లోనే కేసు ఉందని చెబితే ఫామ్ 26లో ఇలాంటి కేసులు మెన్షన్ చేయాల్సిన అవసరం లేదని అధికారి చెప్పారన్నారు. ఎఫ్ఐఆర్ కాలేదు, ఆ కేసు 2016 లోది నేను ఇన్ ఛార్జ్ గా వెళ్లకముందు కేసు అని చెప్పానన్నారు. ఈ పుకార్లు నామినేషన్ రిజెక్ట్ కి ఒక్క రోజు ముందు నుండే బీజేపీ ప్రచారం చేస్తుంది. ఈ విషయంలో మీరు ఎలక్షన్ కమిషన్?కు వెళ్ళి ఫిర్యాదు చేయాలనీ సుప్రీం కోర్టు చెప్పిందన్నారు.

**అందుకే టికెట్ ఇవ్వలేదు:**

కుంభం శివ కుమార్ ఇష్యూలో కేసు సీరియస్ అని గ్రహించి నారాయణపేట టికెట్ ఇవ్వలేదు. కుంభం శివ కుమార్?పై ఎలాంటి కేసు ప్రూవ్ కాలేదు, ఛార్జ్ షీట్ లేదన్నారు. ఒక వ్యక్తి పై ఉన్న అభియోగాలకు కుటుంబంలోని వారికి టికెట్ ఇవ్వకూడదని ఎక్కడ లేదు. రాజ్యసభ తిరస్కరణ విషయంలో మేము ఒక్క నిమిషం కూడా నిరాశ చెందలేదు. ఎందుకంటే బీజేపీ ఎలాంటి రాజకీయం చేసిందో దేశానికి చూపించామన్నారు. ఓటు చోరీ, సీట్ చోరీ జరుగుతోందని రెండేళ్ల నుండి రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు.

# తెలంగాణ మట్టి గడ్డను తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ జయశంకర్: హరీశ్ రావు



హైదరాబాద్, జూన్ 21ప్రభాత సూర్యుడు తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదినం నేడు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం స్పందించారు. ‘ తెలంగాణ మట్టి గడ్డను తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ. తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు వేసిన మహోన్నత దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారు. చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితమైన ఆయన జీవితం, పోరాటం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి. వారి ఆశయాలకు అనుగుణంగా, ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులమై ఉంటామని పునరుద్ఘాటిస్తూ.. ఆచార్య జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు’ అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.

# ఆరోగ్యానికి యోగానే ఉత్తమ మార్గం: బండి సంజయ్



కరీంనగర్, జూన్ 21 ప్రభాత సూర్యుడుఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కరీంనగర్‌లో యోగా దినోత్సవంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. యోగా కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాదని.. శరీరం, ఆత్మని ఏకం చేసేదే యోగా అని తెలిపారు. ప్రపంచమంతా భారతదేశాన్ని యోగా భూమిగా గుర్తించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రపంచమంతా ఆందోళన, ఒత్తిడితో అతలాకుతలం అవుతోందని తెలిపారు. వైద్యులు కూడా యోగా చేయాలని సూచిస్తున్నారని చెప్పుకొచ్చారు. 177 దేశాలు యోగా అవసరాన్ని గుర్తించాయని వివరించారు. ప్రతిరోజు అరగంటపాటు యోగా చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.




# స్వదేశీ.. సంరంభం

## రక్షణ రంగంలో భారత్ ముందడుగు

- కోల్‌కతాలో మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- దూనగిరి, సంశోధక్, అగ్రే నౌకలతో పెరగనున్న నావికాదళ సామర్థ్యం
- రక్షణ రంగంలో భారత్ కొనుగోలుదారుగా ఉండబోదని స్పష్టం చేసిన ప్రధాని
- సముద్ర శక్తి బలంగా ఉన్న దేశమే ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ఎదుగుతుందని వ్యాఖ్య
- యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక సామర్థ్యాలను పెంచనున్న కొత్త నౌకలు

భారత నౌకాదళ శక్తిని, రక్షణ రంగంలో దేశ స్వావలంబనను చాటి చెబుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు నౌకలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. స్టెల్త్ యుద్ధ నౌక 'దూనగిరి', భారీ సర్వే నౌక 'సంశోధక్', జలాంతర్గామి విధ్వంసక నౌక 'అగ్రే' లను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "రక్షణ రంగంలో భారత్ ఇకపై కేవలం కొనుగోలుదారుగా మిగిలిపోదు. మన సైనిక శక్తి ప్రపంచానికి మార్కెట్‌గా మారకూడదు. మన బలానికి నిర్వచనం ప్రపంచానికి మార్కెట్‌గా మారడంలో లేదు, మన స్వావలంబనలోనే ఉంది" అని స్పష్టం చేశారు. ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని, ఇదే నవ భారతానికి ఉన్న అతిపెద్ద బలమని ప్రధాని అన్నారు.

### విక్రాంత్‌తో కొత్త ఆశలు..

కోల్‌కతా, ప్రభాత సూర్యుడు కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నేటి వరకు సాగిన ఈ ప్రయాణం కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోదీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

### మూడు నౌకల ప్రత్యేకతలు

**దూనగిరి:** ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షిపణులు, మధ్యశ్రేణి గగనతల క్షిపణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు.

**సంశోధక్:** ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవ సరాల కోసం సముద్ర గర్భ డేటాను సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి.

**అగ్రే:** ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు



# విజయమే లక్ష్యంగా ముందుకు సాగండి..

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలి
## “ఆల్ ది బెస్ట్... స్టూడెంట్స్”
## నీట్--2026 రీ-ఎగ్జామ్ విద్యార్థులను
## ఉత్సాహపరిచిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
## పరీక్షా కేంద్రాల తనిఖీ -- విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చట





నెల్లూరు, జూన్ 21: ప్రభాత సూర్యుడు“ఆల్ ది బెస్ట్... స్టూడెంట్స్” అంటూ నీట్--2026 రీ-ఎగ్జామినేషన్‌కు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నీట్--2026 రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో గల డి.కె.డబ్ల్యూ. కాలేజ్ ఫర్ ఉమెన్ (ఏ), పొదలకూరు రోడ్ , డి.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), దర్గామిట్ట పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రం వద్ద కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచిస్తూ విద్యార్థులకు ధైర్యం చెప్పారు. అనంతరం పరీక్షకు హాజరైన విద్యార్థులతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, కష్టపడి చదివిన అంశాలపై దృష్టి సారించి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. తమ సామర్థ్యాలపై నమ్మకం ఉంచుకుని పరీక్షను ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడిన కలెక్టర్, పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా వారిని ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రశాంత వాతావరణం విద్యార్థుల విజయానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా మరోసారి విద్యార్థులకు “ఆల్ ది బెస్ట్” చెబుతూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. నీట్--2026 రీ-ఎగ్జామినేషన్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

# పెద్ద పడవ గ్రామానికి తాగునీటి సమస్య

## డిస్ట్రిక్ట్ మిరీష్ ఫండ్ శాంక్షన్ తో భూమి పూజ, టిడిపి రూరల్ అధ్యక్షులు పాకం వెంకటసుబ్బయ్య



సూళ్లూరుపేట (ప్రభాత సూర్యుడు )తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఆబాక గ్రామ పంచాయతీలోని పెద్ద పడవ గ్రామంలో ఎక్కడ బావి త్రవ్వినా ఉప్పు నీళ్లు, త్రాగడానికి నీళ్లు లేక ఆ గ్రామ ప్రజలు ఎన్నో బాధలు పడేవారు. పంచాయితీ నీళ్లు అంది అందని బాపతి, ఆ పరిస్థితిని గమనించిన సూళ్లూరుపేట రూరల్ టిడిపి అధ్యక్షులు పాకం వెంకటసుబ్బయ్య చొరవ తీసుకొని, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ శ్రీమతి నెలవల విజయశ్రీ,మరియు తిరుపతి జిల్లా కలెక్టర్,మరియు పెద్దలు గౌరవనీయులైన కొండేపాటి గంగాప్రసాద్ గార్లకు తెలియపరిచి వారి ఆదేశాల మేరకు ఆబాక గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దపడవ గ్రామం నందు తాగునీటి సమస్య తీర్చుటకుగాను 40ఖా సంపు నిర్మించుటకుగాను డిస్ట్రిక్ట్ మిరీష్ ఫండ్ (ఐవీఖీ) గ్రాంటు 5 లక్షల రూపాయలు గ్రాంటు శాంక్షన్ చేసుకొనుటకు కృషి చేసినారు. మరియు =. ఔ. ా ఐ. జు చంద్రశేఖర్ గారు మరియు ూా. జు భవాని మేడం గారు కడపత్ర పంచాయతీ మాజీ సర్పంచ్ గొంజి వెంకటేశ్వర్లు గారు మరియు ఆబాక గ్రామ కమిటీ అధ్యక్షులు పాకం. నాగయ్య మరియు మేస్త్రి గొంజి వెంకటేశ్వర్లు, కుదిరి వినోద్ ఈ దినము అనగా 21/6/26 తేదీనం తాగు నీటి సంపుకు భూమి పూజ చేసి పని ప్రారంభించడం జరిగింది.

# సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో ఘనంగా 12వ ఇంటర్నేషనల్ యోగాడే





సూళ్లూరుపేట అర్బన్ ప్రభాత సూర్యుడుతిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో టయోగాంధ్ర - స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రఊ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూళ్లూరుపేట స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె దేవేంద్ర రెడ్డి గారి అధ్యక్షతన మరియు మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య గారి పర్యవేక్షణ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు శ్రీమతి డాక్టర్ నెలవల విజయశ్రీ గారు పాల్గొనారు . మొదట శ్రీమతి డాక్టర్ నెలవల విజయశ్రీ గారూ జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం యోగ మాస్టర్లు నూతలపాటి శ్రీనివాసులు , రంజని గారు, మరియు సన్నాయి భాస్కర్ గార్లు భారీ సంఖ్యలో యోగా కార్యక్రమములో పాల్గొన్న వారందరితో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. పిదప స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లో





భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించి క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ మరియు క్లీన్ సూళ్లూరుపేట గ్రీన్ సూళ్లూరుపేట అనే నినాదంతో పరిసరాల పరిశుభ్రత మరియు చెట్ల పెంపకంపై అవగాహన కల్పించారు అనంతరం యోగా మాస్టర్స్ కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో శ్రీమతి డాక్టర్ నెలవల విజయశ్రీ గారు, ు ఐ ా సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి గారు,సూళ్లూరుపేటూవీజ చైర్మన్ అకుతోట రమేష్ గారు, జనసేన నాయకులు నాయుడుపేట ూవీజ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ గారు, ూశీఎఐవీఎ చైర్మన్ ూ+ కిషోర్ గారు, బీజేపీ నాయకులు ఆది నారాయణ రెడ్డి గారు, కిరణ్ గారు,కూటమి నాయకులు, తహసీల్దార్ శ్రీమతి శైలా కుమారి గారు, జ× మురళి కృష్ణ రెడ్డి గారు, ఎలెక్ట్రిక్ ూణ శేఖర్ గారు, మండల విద్యాధికార్లు శ్రీమతి సునీలా గారు, నన్నారు శీనయ్య, వైద్య శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మ సిబ్బంది, విద్యార్థులు మరియు పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.

# అయుష్ శాఖ వారి సహకారం తో యోగలో పాల్గొన్న జైలు సిబ్బంది, ఖైదీలు......





నెల్లూరు ప్రభాత సూర్యుడు నాడు 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కేంద్ర కారాగారం నెల్లూరు నందు అయుష్ శాఖ వారి సహకారం తో జైలు సిబ్బంది 150 మంది మరియు 400 మంది శిక్ష ఖైదీలు, 500 మంది రిమాండ్ ఖైదీలు, 18 మంది మహిళా ముద్దాయిలు పాల్గొనటం జరిగింది. యోగా కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీయుత గౌరవనీయ గుంటూరు రేంజ్ జైళ్ళ ఉపశాఖాధికారి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుష్ శాఖకు చెందిన యోగా నిపుణులు శ్రీ పెంచలయ్య గారు ఖైదీలకు మరియు కారాగార సిబ్బందికి వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ విధానాలు మరియు ధ్యాన ప్రక్రియలను వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం లో పాల్గొన్న సిబ్బంది మరియు ఖైదీల తో యోగాసనాలు వేయించారు. యోగ సాధన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీయుత గౌరవనీయ గుంటూరు రేంజ్ జైళ్ళ ఉపశాఖాధికారి ఐతీ. యం.వరప్రసాద్ గారు ఖైదీలను ఉద్దేశించి తన ప్రసంగంలో యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు. యోగా యొక్క ఉపయోగం, విశిష్టత మరియు ప్రతిరోజూ అలవరచుకోవటం వలన ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చు, కష్ట పడే తత్వం, ఏకాగ్రత, మనోధైర్యం, మరియు పట్టుదల ఆత్మవిశ్వాసం మరియు భావోద్వేగ సమతుల్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. యోగా అలవాటు గా మారి ప్రతి పనిని శ్రద్ధతో చేయటం వలన వారు చేసే ప్రతి పనిలో విజయం సాధిస్తారు. దాని వలన వారు ఆనందకరమైన జీవితాన్ని అలవరుచుకుంటారు. మనుషులు వృధాప్యం వచ్చే వరకు ఆరోగ్యంగా, ఆనందంగా గడుపుటకు యోగా దోహద పడుతుందని తెలియచేశారు. ఈ సందర్భంగా కేంద్ర కారాగారం నెల్లూరు నందు అయుష్ శాఖ వారితో మూడు మాసాల ట్రైనింగ్ కోర్స్ ఏర్పాటు చేసి ఖైదీలకు శిక్షణ ఇచ్చి వీరి ద్వారా రాష్ట్రం లో ఉన్న జిల్లా జైళ్ళ లోని ఖైదీలకు యోగా నేర్పవచ్చని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని సూచించారు. ముఖ్యంగా ఖైదీలలో సానుకూల దృక్పథం, మానసిక స్థైర్యం మరియు క్రమశిక్షణ పెంపొందించడంలో యోగా ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కారాగారం నెల్లూరు పర్యవేక్షణాధికారి, శ్రీ ఐతీ. వి. సన్యాసిరావు గారు, యోగా యొక్క విశిష్టత, ఉపయోగాలను తెలియచేస్తూ జైలులో ఇప్పటివరకు యోగాను ఖైదీల మానసిక ఒత్తిడిని తగ్గించడం లో సాధనంగా ఉపయోగించామని, కాని ఇప్పటి నుండి పరిపూర్ణంగా వృద్ధి చెందడానికి సాదనంగా వాడుతామని ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా శరీరం, మనస్సులో కలిగే సానుకూల మార్పులను వివరించారు. యోగాను ప్రతి రోజు దైనందిన కార్యక్రమంలో భాగంగా చేసితిమి అని తెలియచేసారు,అదనపు పర్యవేక్షణాధికారి యం.వెంకటేశ్వర్లు మరియు ఉప పర్యవేక్షణాధికారి వి. మహేశ్వరుడు, మరియు ఇ తర అధికారులు, సిబ్బంది మరియు అయుష్ శా ఖ అధికారులు యోగ కార్యక్రమాన్ని వి జయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఉప ప ర్యవేక్షణాధికార్ కృతజ్ఞతలు తెలియచేశారు.

# జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం.

## ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘణ సన్మానం.





కోట. (ప్రభాత సూర్యుడు) నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామంలో ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాతల దినోత్సవం, ఫాదర్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ బి మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పవరపు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేశారు. తండ్రి లాంటి వెంకటేశ్వరరావు గారు తనకు సహచర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఈ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఆయన పేరిట నిర్వహిస్తున్న ఎం వి రావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు నిలయంగా మారిందని ఆయన అన్నారు. నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ వారు రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. తదుపరి రక్తదాతలకు ఎంవి రావు ఫౌండేషన్ వారు షీల్డ్, ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, బి మధుసూదన్ రావు, పుట్టయ్య మల్లికార్జునరావు రక్త దాతలు పాల్గొన్నారు.

# రేపు సూళ్లూరుపేట, తడ మండలాల వైసీపి శ్రేణులతో ముఖాముఖి! కిలివేటి

## BLA\T, బూత్ ఇన్చార్జిలతో కీలక సమావేశం, తప్పనిసరి అని కిలివేటిసంజీవయ్య పిలుపు,



సూళ్లూరుపేట ప్రభాత సూర్యుడువైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయి మరియు బూత్ స్థాయి పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించింది. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలో మరింత సమర్థవంతంగా, వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా రేపు ఒక కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన జూన్ 22, సోమవారం సాయంత్రం 5:00 గంటలకు సూళ్లూరుపేట పట్టణంలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఈ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం జరగనుంది. “సమావేశం అజెండా - కీలక అంశాలపై చర్చ”ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో సూళ్లూరుపేట టౌన్, సూళ్లూరుపేట రూరల్ మరియు తడ మండలాలకు చెందిన పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ ఇన్‌చార్జ్‌లు మరియు ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత మరియు నిర్వహణ. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు ఓటరు జాబితాల పునఃపరిశీలన. భవిష్యత్ కార్యాచరణలో దీూాల బాధ్యతలు, కర్తవ్యాలు. ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ తరఫున చేపట్టబోయే రాబోయే ఉద్యమ కార్యక్రమాలపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించి, కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ కార్యకలాపాల సమర్థవంతమైన నిర్వహణకు గాను ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు, నాయకులకు అవసరమైన కీలక సూచనలు, మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయం స్పష్టం చేసింది. “శ్రేణులంతా తరలిరావాలి - కిలివేటి సంజీవయ్య”పార్టీ ప్రతిష్టను పెంచే ఈ సంస్థాగత ఎన్నికల/ రాజకీయ క్రతువులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. సూళ్లూరుపేట టౌన్, రూరల్, మరియు తడ మండలాలకు చెందిన అన్ని బూత్ కమిటీల ఇన్‌చార్జ్‌లు, దీూాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, మరియు సకల పార్టీ కార్యకర్తలు ఎవరూ మినహాయింపు లేకుండా రేపటి సమావేశానికి తప్పనిసరిగా హాజరై, విజయవంతం చేయాలని కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## యోగాను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి
## ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకుందాం
## శ్వాస మీద ధ్యాస నిలుపుదాం
## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





నెల్లూరు, జూన్ 21 :ప్రభాత సూర్యుడుశ్వాస మీద ధ్యాస నిలిపి ప్రతి రోజు యోగా చేయండి.. సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు పట్టణంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు తో కలసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. యోగా గురువుల సూచనల మేరకు హాజరైన పలువురు ప్రముఖులతో పాటు ప్రజలందరూ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. ఇది మన రాష్ట్రం, దేశానికే కాక ప్రపంచానికే గర్వకారణం. యోగా అనేది మన భారతీయ సంస్కృతికి ప్రతీక మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి మార్గదర్శి అని చెప్పవచ్చునన్నారు. ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచే శరీర శుద్ధి, మనస్సు నియంత్రణ, ఆత్మ సాధన అనేవి యోగా సాధనలో ఉన్నాయన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి ఈరోజు పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ అభినందిస్తున్నాను. మీరు చూపిన ఆసక్తి యువతలో చైతన్యం, ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు మార్గం చూపుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. మీ ఇంట్లోనే ఒక అరగంట యోగ సాధన చేస్తే ఆరోగ్యమే కాక మానసిక ఉల్లాసానికి దోహదపడుతు ందని, ఈ యోగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకె ళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అల వర్చుకొని యోగా, ధ్యానం, వాకింగ్ వంటి మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు ఏదైనా కొత్త అలవాటు చేసుకోవాలంటే దానిని కనీసం 21 రోజుల పాటు నిరంతరంగా ఆచరించాలని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం వంటి చెడు అలవాట్లను మానుకోవడంలోనూ, యోగా వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవడంలోనూ ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రజల్లో యోగాపై మంచి అవగాహన ఏర్పడిందని చెప్పారు. మరో కొన్ని రోజులు ఇదే ఉత్సాహంతో కొనసాగితే యోగా ప్రజల దైనందిన జీవితంలో భాగమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉదయం వేళల్లో వాకింగ్‌కు వచ్చే అనేక మందిని చూస్తున్నామని, వారిని ఎవరూ బలవంతం చేయకపోయినా అది వారి జీవనశైలిలో ఒక భాగంగా మారిందని చెప్పారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఏదో ఒక ఆరోగ్యకరమైన శారీరక కార్యకలాపాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. గత 13 రోజులుగా యోగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది విశేష కృషి చేశారని కలెక్టర్ అభినందించారు. ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెం కటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమ న్వయం చేస్తూ వివిధ ప్రాంతాల్లో నిర్వహించడంలో కీలక పా త్ర పోషించారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు యో గా పై అవ గాహన పెంచేందుకు యోగాంధ్ర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిందన్నారు. థీమ్ బేస్డ్ యోగా కార్యక్ర మాలతో పా టు ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖతో కలిసి, జిల్లా స్థాయి నుండి గ్రామీణ ప్రాంతాల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మనం అందరం ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిం చుకుందా మన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్య వాదాలు తెలియజేశారు.

## నెల్లూరు లో 15 పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి.... మంత్రి నారాయణ:






నెల్లూరు ప్రభాత సూర్యుడుదేశంలోనే నెల్లూరు జిల్లాను అగ్రగామిగా ఉంచాలని లక్ష్యంతో 15 పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతున్నదని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక మూలపేటలోని దేవి రెడ్డి శారద ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో అభివృద్ధి పనులు పరిశీలన అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 8 నెలల క్రితం పాఠశాల ప్రాంగణం భవంతులు చాలా శిధిలావస్థలో ఉన్నాయని వాటిని అభివృద్ధి పరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. డి ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సుధాకర్ రెడ్డి గారికి అభివృద్ధి చేసిన విఆర్ స్కూల్ ను చూపడం జరిగిందని, అప్పుడు వారు తను ఉన్న ప్రాంతమైన మూలపేటలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చారన్నారు. సుధాకర్ రెడ్డి వారి బ్రదర్స్ కలిసి 20 కోట్ల అంచనా తో 24 వేల చదరపు అడుగుల తో ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారని తదనుగుణంగా నేడు రెండు అంతస్తులు పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మిగతా బ్లాక్ లను కూడా చేయడం జరుగుతుందన్నారు. వి ఆర్ హైస్కూల్ లో సుమారుగా 400 మంది పిల్లలు ఒకేసారి భోంచేసే విధంగా డైనింగ్ హాలును ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ స్కూలు పక్కన ఉన్న ప్రదేశం లో డైనింగ్ హాల్ నిర్మించడానికి అంచనాలు తయారు చేయాలని సూచించడం జరిగిందన్నారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. 3 సంవత్సరంల పిల్లలనుంచి 5 ఐదవ తరగతి వరకు మరియు 6 నుంచి 10వ తరగతి వరకు క్లాస్లు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంత భవనం నిర్మించిన సుధాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు లో మొత్తం 15 హై స్కూల్స్ ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అందుకు అనుగుణంగా వి పి ఆర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ మరియు టీవీఎస్ వంటి కంపెనీలతో మాట్లాడి అదేవిధంగా తన పూర్వ విద్యార్థుల చేత కూడా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు.

నారాయణ స్కూల్ లో కూడా అంత ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదని పేదలకు నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిని పైకి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశం అన్నారు .

రాష్ట్ర ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదం చేసేలా ఉన్నత వర్గాల నుండి వారికి లబ్ది చేకూర్చే విధంగా ౹4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటప్పయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్--2026 రీ-ఎగ్జామినేషన్



నెల్లూరు, జూన్ 21: ప్రభాత సూర్యుడునెల్లూరు జిల్లాలో నిర్వహించిన నీట్--2026 రీ-ఎగ్జామినేషన్ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నీట్ పరీక్షకు నెల్లూరు నగరంలోని 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 3,005 మంది విద్యార్థులకు గాను వారిలో 2,758 మంది హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. అలాగే గూడూరు పట్టణంలోని 3 పరీక్షా కేంద్రాల్లో 499 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా, 437 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. నీట్--2026 రీ-ఎగ్జామినేషన్ నిర్వహణకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి, పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించిందన్నారు. పరీక్షల నిర్వహణలో సమన్వయంతో పనిచేసిన సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

## ఘనంగా అనుమసముద్రంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఏఎస్పేట ప్రభాత సూర్యుడుఏఎస్ పేట మండలంలోని అనుమసముద్రం గ్రామంలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ డెవలప్మెంట్ ఆఫీసర్ బి ప్రసన్నకుమారి మరియు గ్రామ సచివాలయం కంప్యూటర్ ఆపరేటర్ వేణు వెల్ఫేర్ అసిస్టెంట్ హరి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు ఎన్ఆర్జిఎస్ కార్మికులకు యోగ ఆసనాలు వేపించి శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు గ్రామంలో అనేక ఏరియాలలో ఈ యోగా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు ర్యాలీ నిర్వహించారు యోగా గురించి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనంతరం గ్రామ డెవలప్మెంట్ ఆఫీసర్ బి ప్రసన్నకుమారి మరియు సచివాలయ ఉద్యోగులు మరియు ఎన్ఆర్జిఎస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నీట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు.



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి తిరుపతి ప్రభాత సూర్యుడుతిరుపతి జిల్లా లో నీట్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో చేపట్టిన బందోబస్తు చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ గారు పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని సూచించారు. పరీక్షా సమయాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు.

## వరదయ్య పాలెం మండలంలో సుడిగాలి పర్యటన చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి వరదయ్యపాలెం ప్రభాత సూర్యుడు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్య పాలెం మండలం లోని అంబూరు గ్రామం సాఫ్ట్ వేర్ నాగిళ్ళ పవన్ కళ్యాణ్ వివాహ హల్దీ కార్యక్రమం లో పాల్గొని ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే అనంతరం వరదయ్య పాలెం రామలింగేశ్వర చౌడేశ్వరి తిరుణాల ఉత్సవాలలో పాల్గొన్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి ఆశీర్వాదలు అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు, దుస్సాలువతో సత్కరించిన గ్రామ పెద్దలుఅలాగే యానాదివేట్టు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు మురళి నాయుడు కాలి గాయంతో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన విషయం తెలిసి పరామర్శించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిలమత్తురు పంచాయతీ కిలారు సురేష్ నాయుడు గారి తండ్రి కిలారు జగన్నాథం నాయుడు మరణంతో బాధ పడుతున్న కుటుంబాన్ని అలాగే రాచకండ్రిగ గ్రామం సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకుడు తడ చెల్లయ్య కుటుంబాలను ఓదార్చి ధైర్యంగా ఉండాలని పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ కూటమి జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సినిమా షో

# వెండితెరపై శ్రీముఖి!

- బుల్లితెరపై నుంచి బిగ్ స్క్రీన్‌కు
- సపోర్టింగ్ రోల్స్‌లో నటన అదుర్స్



బుల్లితెరపై తన చురుకుదనం, ఎనర్జీతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన శ్రీముఖి, తాజాగా రిలీజైన మా ఇంటి బంగారం సినిమాతో మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. యాంకర్‌గా ఇప్పటికే భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్న ఆమె, సినిమాల్లో మాత్రం ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు పొందిన క్యారెక్టర్లను అందుకోలేకపోయింది. కానీ ఈ సినిమా పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీముఖికి దక్కిన పాత్ర పెద్దది కాకపోయినా, కథలో తన ఉనికిని స్పష్టంగా చాటుకునేలా ఉండటం విశేషం. ముఖ్యంగా కుటుంబ నేపథ్యంలో సాగే సన్నివేశాల్లో ఆమె చూపించిన నేచురల్ యాక్టింగ్ ఆడియన్స్ ను ఆకట్టుకుంటోంది. గతంలో తెరపై కనిపించినప్పుడు ఎక్కువగా తన టెలివిజన్ ఇమేజ్ ప్రభావం కనిపించేదనే అభిప్రాయం ఉండేది. కానీ ఈ సినిమాలో మాత్రం పాత్రకు తగ్గట్టుగా తనను పూర్తిగా మార్చుకుని కనిపించిందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది శ్రీముఖి కెరీర్‌కు పెద్ద మలుపు అవుతుందా అనే ప్రశ్నకు ఇప్పుడే సమాధానం చెప్పడం కష్టమే కానీ, ఈ సినిమా చూశాక డైరెక్టర్లు, రైటర్స్‌కు ఆమె గురించి కొత్త ఆలోచన కలిగించే అవకాశం మాత్రం ఉంది. ముఖ్యంగా ఫ్యామిలీ స్టోరీస్, మధ్యతరగతి నేపథ్య పాత్రలు లేదా హీరోహీరోయిన్ల చుట్టూ తిరిగే ప్రామినెంట్ సపోర్టింగ్ రోల్స్ కోసం శ్రీముఖిని పరిశీలించే అవకాశాలు పెరగొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం కూడా ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో బలమైన మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల కొరత గురించి తరచూ చర్చ జరుగుతోంది. ఒకప్పుడు ఫ్యామిలీ మూవీస్ లో కీలకంగా కనిపించిన వారు ఇప్పుడు వయసు పెరిగి పెద్ద వారవడంతో పరిమితంగా మాత్రమే సినిమాలు చేస్తున్నారు. కొత్త తరం నుంచి కూడా ఆ స్థాయిలో గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో కనిపించడంలేదు.దీంతో డైరెక్టర్లు తరచూ ఒకే ముఖాలపై ఆధారపడాల్సి వస్తోంది. అలాంటి సమయంలో ప్రేక్షకులకు పరిచయమైన, నటనపై పట్టున్న, కుటుంబ ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్ కలిగిన శ్రీముఖి వంటి నటి ఇండస్ట్రీకి ఉపయోగపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమెకు గ్లామర్ ఇమేజ్ మాత్రమే కాకుండా కామెడీ, ఎమోషనల్ సీన్స్, కుటుంబ కథలలో సహజంగా ఒదిగిపోయే సామర్థ్యం కూడా ఉందని ఈ సినిమా ద్వారా మరోసారి రుజువైందని విశ్లేషకులు చెబుతున్నారు.

## వయ్యారి.. భామలు!

### అభిమానులకు కనువిందే

- ఏంజెలినా జోలీతో కలిసి నటించనున్న ప్రియాంక
- హాలీవుడ్ లేడీ సూపర్ స్టార్, గ్లోబల్ స్టార్ స్క్రీన్ షేర్



ఇండియన్ సినిమా టూ ఇంటర్నేషనల్ స్థాయికి ఎదిగిన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోరు హాలీవుడ్‌లో సరికొత్త మైలురాళ్లను అందుకుంటోంది. హాలీవుడ్ వెండితెరపై కూడా వైవిధ్యాన్ని చాటుకుంటున్న పీసీ నిరంతరం క్రేజీ ప్రాజెక్టులతో వార్తల్లో నిలుస్తోంది. తాజాగా అమ్మడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన అభిమానులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. హాలీవుడ్ అగ్ర నటి, ఆస్కార్ విజేత ఏంజెలీనా జోలీతోకలిసిసరికొత్త ప్రాజెక్ట్‌లో భాగం కాబోతున్నట్లు ప్రియాంక స్వయంగా వెల్లడించారు. ఈ ప్రకటన అంతర్జాతీయ మీడియాలో సంచలనాన్ని సృష్టిస్తోంది. అయితే ఈ కాంబినేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పీసీ రహస్యంగా ఉంచారు. ఇదొక పూర్తి స్థాయి హాలీవుడ్ సినిమానా? లేక అంతర్జాతీయ బ్రాండ్ ప్రకటన రంగమా? సమాజంలో మార్పు తీసుకొచ్చే ఏదైనా సామాజిక సేవా కార్యక్రమమా? అనే విషయాలపై పీసీ క్లారిటీ ఇవ్వలేదు. అయితే ఇద్దరు గ్లోబల్ ఐకాన్స్ ఒకే వేదికపైకి వస్తున్నారనే వార్త ప్రపంచవ్యాప్త సినీ ప్రియులలో భారీ అంచనాలను, ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ సందర్భంగా ఏంజెలీనా జోలీపై తనకున్న గౌరవాన్ని ప్రియాంక పంచుకున్నారు. ఏంజెలీనా జోలీ వంటి నటీమణులు వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ ఎంతో స్ఫూర్తినిస్తారని కొనియాడారు. జోలీ కేవలం వెండితెరపైనే కాకుండా ఐక్యరాజ్యసమితి రాయబారిగా అంతర్జాతీయంగా చేస్తున్న సామాజిక సేవలు, మానవతా దృక్పథం ఎందరికో ఆదర్శంగా నిలిచాయని.. అలాంటి వ్యక్తితో కలిసి పనిచేసే అవకాశం రావడం ఒక గొప్ప అనుభూతిగా ప్రియాంకభావిస్తున్నారు.ఈప్రాజెక్ట్వారా ఇద్దరి మధ్య ఉన్న సృజనాత్మక బంధం మరింత బలోపేతం కానుందని తెలుస్తోంది. ఇంకా హాలీవుడ్‌లో తమదైన ముద్ర వేసిన ఇతర అంతర్జాతీయ తారలైన పెనెలోప్ క్రజ్, సల్మా హాయెక్ వంటి నటీమణుల కెరీర్ గ్రాఫ్‌ను కూడా తాను ఎంతో గౌరవిస్తానని ప్రియాంక ఈ సందర్భంగా వెల్లడించారు.

## కిరణ్మయి.. కితకితలు!

### నవ్వుల పూలు పూయిస్తున్న నటన

- హీరోయిన్‌గా సమంతా.. పేరు మాత్రం మంజూషాకి
- మా ఇంటి బంగారంలో నవ్వులే నవ్వులు



సినిమాల్లో కొన్నిసార్లు హీరో, హీరోయిన్ల కంటే ఒక చిన్న రోల్ ప్రేక్షకుల మదిలో ఎక్కువ రోజులు నిలిచిపోతుంది. తాజాగా రిలీజైన మా ఇంటి బంగారం విషయంలో కూడా అలాంటి చర్చ జరుగుతోంది. స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాలో ఆమె ఫ్రెండ్ కిరణ్మయి రోల్ పోషించిన మంజూష ముక్కవిల్లి ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మూవీ అంతా సమంత చుట్టూనే తిరిగినా, ఆమెకు తోడుగా కనిపించిన కిరణ్మయి రోల్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి ఆ రోల్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాలో కనిపించిన ప్రతిసారి తన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, కామెడీ టైమింగ్ తో మంజూష ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ్థలో కొన్ని ఎమోషనల్ సీన్స్ సాగుతున్నప్పటికీ, మంజూష కనిపించిన సందర్భాల్లో ప్రేక్షకులను నవ్వించడం విశేషం. అందుకే ఇప్పుడు ఆమె గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో కనిపిస్తోంది. మంజూష ముక్కవిల్లి సోషల్ మీడియాలో ఇప్పటికే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఒకప్పటి లెజెండరీ యాక్ట్రెస్ లు సూర్యకాంతం, ఛాయాదేవి, నిర్మలమ్మ వంటి వారి ఎక్స్‌ప్రెషన్స్ ను ఇమిటేట్ చేస్తూ చేసిన రీల్స్ తో ఆమెకు స్పెషల్ ఫాలోయింగ్ ఏర్పడింది. అప్పటి యాక్ట్రెస్ ల మేనరిజమ్స్ ఇప్పటి జెనరేషన్ కు పరిచయం చేసే విధంగా ఆమె రూపొందించిన వీడియోలు మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఇదే అంశం దర్శకురాలు నందినీ రెడ్డి దృష్టిని ఆకర్షించినట్టు తెలుస్తోంది. సూర్యకాంతం యాక్టింగ్ కు అభిమానిగా పేరున్న నందినీ, మంజూష రీల్స్ చూసి ఆకట్టుకున్నారని సమాచారం. ఆ తర్వాత కిరణ్మయి రోల్ కోసం ఆమెను పలుమార్లు ఆడిషన్ చేసి ఎంపిక చేసింది. ఇప్పుడు సినిమా రిజల్ట్ చూస్తే ఆ నిర్ణయం ఎంత సరైనదో అర్థమవుతోంది. నిజానికి ఇలాంటి పాత్రకు ఇప్పటికే పేరున్న యాక్ట్రెస్ ను తీసుకోవడం దర్శకులకు ఈజీనే. కానీ కొత్త ఫేస్ ను సెలెక్ట్ చేయడం వల్ల ప్రేక్షకులు పాత్రతో మరింత సహజంగా కనెక్ట్ అయ్యారు. ఎలాంటి స్టార్ ఇమేజ్ లేకుండా పాత్రలో పూర్తిగా కలిసిపోవడం మంజూషకు ప్లస్ అయింది. అందుకే ఇప్పుడు చాలామంది ప్రేక్షకులు కిరణ్మయిని పాత్రగానే గుర్తుపెట్టుకుంటున్నారు.

## సిద్ శ్రీరామ్ లవ్ సాంగ్!

ఒరియా పిల్ల అంటూ మెస్మరైజ్



భిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో శ్రీవిష్ణు.. ఇప్పుడు కామ్రేడ్ కళ్యాణ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ తో ఆసక్తి పెంచిన ఆ చిత్రం, తాజాగా విడుదలైన తొలి పాట ఒరియా పిల్లతో మరింత బజ్ ను క్రియేట్ చేసింది. ముఖ్యంగా సిద్ శ్రీరామ్ వాయిస్ మరోసారి పాటను ప్రేక్షకుల హృదయాలకు దగ్గర చేసింది. 1992 నాటి ఆంధ్రా ఒడిశా బోర్డర్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఆ సినిమాకు జానకి రామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. కోన వెంకట్ సమర్పణలో వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. విలేజ్ లవ్ స్టోరీకి పొలిటికల్, సోషల్ ఎలిమెంట్స్ యాడ్ చేసి రూపొందిస్తున్న ఆ సినిమా నుంచి విడుదలైన తొలి సాంగ్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఒరియా పిల్ల సాంగ్ లో ప్రేమలో పడిన ఓ యువకుడి మనసులోని ఫీలింగ్స్ ను ఎంతో అందంగా చూపించారు. ఒడిశాకు చెందిన ఓ యువతిని చూసి ప్రేమలో పడిన వ్యక్తి ఆమె వెంట తిరిగే తీరును, ప్రేమలోని అమాయకత్వాన్ని లిరిక్స్ ద్వారా చూపించారు. భాస్కరభట్ల అందించిన వర్డ్స్ ఈజీగా అర్థమయ్యేలా ఉండటమే కాకుండా, పాటలోని ఎమోషన్స్ మరింత స్ట్రాంగ్ గా చెబుతున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ ఆ పాటకు అందించిన స్వరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇ సాంగ్ లో మెయిన్ హైలైట్ గా నిలిచింది సిద్ శ్రీరామ్ వాయిస్. ప్రేమలో మొదటిసారి కలిగే ఆనందం, ఎగ్జైట్మెంట్ వంటి ఫీలింగ్స్ ను అద్భుతంగా పలికించారు. గతంలో ఎన్నో హిట్ మెలోడీలతో ప్రేక్షకులను అలరించిన సిద్ శ్రీరామ్, ఒరియా పిల్లతో మరోసారి తన మార్క్ చూపించారని మ్యూజిక్ లవర్స్ అభిప్రాయపడుతున్నారు.

## ఎంతమాట.. ఎంతమాట!

- ఎన్టీఆర్ డైలాగ్ చెప్పిన భాగ్యశ్రీ
- సోషల్ మీడియాలో వీడియో ట్రెండింగ్

సోషల్ మీడియాలో ఎప్పుడూ ఏదో ఒక కొత్త అప్డేట్ తో హడావిడి చేసే భాగ్యశ్రీ బోర్సే ఇప్పుడు ఒక సరికొత్త వీడియోతో అందరిని ఎట్రాక్ట్ చేసింది. సాధారణంగా గ్లామర్ ఫోటోలతో ఫ్యాన్స్ కు టచ్ లో ఉండే ఈ భామ.. ఈసారి మాత్రం తనలోని అసలైన టాలెంట్ ను బయటపెట్టింది. ఆమె అద్భుతంగా చెప్పిన ఒక లెజెండరీ డైలాగ్ వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. తెలుగు సినిమా చరిత్రలో ఎన్టీఆర్ నటించిన దాన వీర శూర కర్ణ సినిమాకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందులో దుర్యోధనుడి పాత్రలో ఆయన చెప్పిన 'ఎంత మాట ఎంత మాట' అనే డైలాగ్ ఇప్పటికీ ఒక ఎపిక్ లాగా నిలిచిపోయింది. అంతటి కష్టమైన పౌరాణిక డైలాగ్ ను భాగ్యశ్రీ చాలా సునాయాసంగా చెప్పేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అసలు తెలుగు మాతృభాష కాని ఒక నటి ఇంత స్పష్టంగా డైలాగ్ చెప్పడం నిజంగా మెచ్చుకోవాల్సిన విషయమే. ఈ వీడియోలో ఆమె పలికిన ప్రతి పదం చాలా స్పష్టంగా ఉంది. క్షత్రియ పరీక్ష, కుల పరీక్ష లాంటి పదాలను పలకడంలో ఆమె తీసుకున్న జాగ్రత్త క్లియర్ గా తెలుస్తోంది. ఆ డైలాగ్ కు తగ్గట్టుగా కళ్ళతో ఆమె ఇచ్చిన ఎక్స్ ప్రెషన్స్ సీన్ కు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. కేవలం డైలాగ్ బట్టీ పట్టకుండా దాని అర్థం తెలుసుకుని ఫీల్ తో చెప్పినట్లు ఆమె హావభావాలు చూస్తే మనకు ఇట్టే అర్థమైపోతుంది. బ్లూ కలర్ శారీలో మెరిసిపోతూ చాలా అందంగా కనిపిస్తున్న భాగ్యశ్రీ.. ఏదో క్యాజువల్ గా మాట్లాడుతున్నట్లు అనిపిస్తూనే సడన్ గా ఆ పవర్ ఫుల్ డైలాగ్ తో సర్‌ప్రైజ్ చేసింది. సాధారణంగా నిలబడి ఆమె ఆ రేంజ్ లో డైలాగ్ చెబుతుంటే పక్కన ఉన్న హీరో అఖిల్, యాంకర్ సుమ కూడా అలా ఆశ్చర్యంగా చూస్తుండిపోయారు. చేతులతో యాక్షన్ చేస్తూ, ఒక పర్ఫెక్ట్ టైమింగ్ తో ఎక్కడా తడబడకుండా ఆమె చెప్పిన విధానం ప్రతి ఒక్కరినీ భలే ఆకట్టుకుంటోంది.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555